
సాక్షి శ్రీకాకుళం

బుధవారం, 21, ఫిబ్రవరి, 2024



ఘనంగా శ్రీముఖలింగేశ్వరుని తిరువీధి

జలుమూరు: శ్రీముఖలింగంలో వెలసిన మధుకేశ్వరుని తిరువీధి ఉత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. మాఘ మాసం శుద్ధ భీష్మ ఏకాదశి సందర్భంగా క్రతువు నిర్వహించారు.

340 మందికి రూ.2.13 కోట్లు

వైఎస్సార్ కల్యాణమస్తు, షాదీ తోఫా నగదు విడుదల



లబ్ధిదారులకు నమూనా చెక్కును అందజేస్తున్న కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్

శ్రీకాకుళం పాతబస్టాండ్: వైఎస్సార్ కల్యాణ మస్తు, షాదీ తోఫా నగదు విడుదలైంది. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆడపిల్లల తల్లుల ఖాతాల్లో డీబీటీ ద్వారా మంగళవారం బటన్ నొక్కి నగదు జమ చేశారు. జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మనజీర్ జిలాని సమూన్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 340 మంది లబ్ధిదారులకు రూ.2.13 కోట్లు జమ చేసినట్లు తెలిపారు. పేద తల్లిదండ్రులకు అండగా నిలుస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, దివ్యాంగులు, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల్లోని ఆడ పిల్లలకు వైఎస్సార్ కల్యాణమస్తు, ముస్లిం, మైనార్టీ ఆడ పిల్లలకు వైఎస్సార్ షాదీ తోఫా ద్వారా వారి తల్లుల బ్యాంకు ఖాతాలో నగదు జమ చేసినట్లు వివరించారు. మహిళలకు 18 ఏళ్లు, పురుషులకు 21 ఏళ్ల వయసు ఉండాలని, దీని వల్ల బాల్య వివాహాలు నివారించేందుకు సాధ్యమవుతుందని చెప్పారు. నూతన వధూ వరులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం లబ్ధిదారులకు నమూనా చెక్కును అందజేశారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ విద్యాసాగర్, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు వై.విశ్వమోహన్ రెడ్డి, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ జిల్లా అధికారి అనురాధ ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.